చదువు

10

■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్

ఈనాడు

బుధవారం జులై 5, 2023

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ఏపీ హైకోర్టులో లా క్లర్క్ పోస్టులు

అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కాంట్రాక్ట్ ప్రాతిపదికన 26 లా క్లర్క్ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
అర్హత: న్యాయశాస్త్రంలో డిగ్రీ.
వయసు: 30 ఏళ్లు మించకూడదు.
పే స్కేల్: నెలకు రూ.35000.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను ది రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్), హైకోర్టు ఆఫ్ ఏపీ, అమరావతి, నేలపాడు, గుంటూరు జిల్లా చిరునామాకు పంపించాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 22-07-2023.
వెబ్‌సైట్: https://hc.ap.nic.in/

ప్రవేశాలు

ఐఐటీ ఇందౌర్‌లో ఎంటెక్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇందౌర్ 2023-24 విద్యాసంవత్సరానికి డిఫెన్స్ టెక్నాలజీలో ఎంటెక్ ప్రోగ్రాం ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీతో పాటు డిఫెన్స్/ ల్యాబొరేటరీ/ ఇస్రో/ డిఫెన్స్ ఇండస్ట్రీ తదితర పరిశ్రమలు/ సంస్థల్లో కనీసం రెండేళ్ల పని అనుభవం.
ఎంపిక: అకడమిక్ ప్రతిభ, పరిశోధనానుభవం, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-07-2023.
ఇంటర్వ్యూ తేదీ: 18-07-2023.
వెబ్‌సైట్: https://iiti.ac.in/

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో డిప్లొమా

న్యూదిల్లీలోని నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా 2023 విద్యాసంవత్సరానికి డ్రామాటిక్స్‌లో డిప్లొమా కోర్సు (ఫుల్ టైం రెసిడెన్షియల్)లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
విభాగాలు: యాక్టింగ్, డిజైన్, డైరెక్షన్ ఇతర థియేటర్ సంబంధిత విభాగాలు.
సీట్లు: 29
అర్హతలు: ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేషన్. థియేటర్ ప్రొడక్షన్స్‌లో భాగస్వామ్యంతో పాటు హిందీ/ ఇంగ్లిష్ పరిజ్ఞానం.
బోధన మాధ్యమం: హిందీ/ ఇంగ్లిష్.
వయసు: 01.07.2022 నాటికి 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: ప్రిలిమినరీ, ఫైనల్ టెస్ట్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 10-07-2023.
వెబ్‌సైట్: https://onlineadmission.nsd.gov.in/2023/

డా.వైఎస్సార్ హెచ్‌యూ హార్టిసెట్-2023

పశ్చిమగోదావరి జిల్లా వెంకటరామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చరల్ యూనివర్సిటీ 2023-24 విద్యాసంవత్సరానికి బీఎస్సీ ఆనర్స్ హార్టికల్చర్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నిర్వహించే కామన్ ఎంట్రన్ టెస్ట్- హార్టిసెట్-2023 నోటిఫికేషన్ విడుదల చేసింది.
అర్హత: డిప్లొమా ఇన్ హార్టికల్చర్.
వయసు: 17 నుంచి 22 సంవత్సరాల మధ్య ఉండాలి.
సీట్లు: 92 (52 యూనివర్సిటీ కాలేజీ సీట్లు, 40 ప్రైవేట్ కాలేజీ సీట్లు)
ప్రవేశ పరీక్ష మాధ్యమం: ఇంగ్లిష్, తెలుగు.
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: రిజిస్ట్రార్, డా.వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీ, వెంకటరామన్నగూడెం, పశ్చిమగోదావరి జిల్లా.
దరఖాస్తుకు చివరి తేదీ: 15-07-2023.
పరీక్ష తేదీ: 22-08-2023.
వెబ్‌సైట్: https://drysrhu.ap.gov.in/

వాక్ ఇన్స్

ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ), డీఆర్డీఏ, ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జులై 7న విశాఖపట్నం జిల్లా గాజువాక వికాస్ నగర్ స్టీల్ సిటీలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. ఈ మేళాలో 11 బహుళజాతి సంస్థలు పాల్గొననున్నాయి. అర్హులైన పురుష, మహిళా అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావచ్చు.
1. నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్: బ్రాంచ్ ఇంఛార్జ్, వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, క్లర్కు, క్యాషియర్, డ్రైవర్
2. సినర్జీ కాస్టింగ్స్ లిమిటెడ్: ట్రైనీ/ ఆపరేటర్ ట్రైనీ
3. టీమ్‌లీజ్: వైర్‌మ్యాన్
4. టీమ్‌లీజ్: ఇన్‌స్టాలేషన్ ఇంజినీర్
5. వెబ్ ప్రో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్: మెషిన్ హెల్పర్, ప్యాకింగ్ హెల్పర్, డెలివరీ బాయ్స్
6. వెబ్ ప్రో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్: కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్స్
7. వెబ్ ప్రో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్: మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్
8. వెబ్ ప్రో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్: ప్రొడక్షన్ సూపర్‌వైజర్
9. జయభేరి ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్: సర్వీస్ అడ్వైజర్స్, పెయింటర్స్, డెంటర్స్, కస్టమర్ కేర్ అడ్వైజర్, సిస్టమ్ ఆపరేటర్
10. డెక్కన్ ఫైన్ కెమికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్: ట్రైనీ కెమిస్ట్
11. హోబెల్ బెలోస్ కంపెనీ: ట్రైనీ ఇంజినీర్లు
12. హోబెల్ బెలోస్ కంపెనీ: షార్ప్ ఫ్లోర్ సపోర్టర్స్
13. యోకోహామా ఆఫ్ - హైవే టైర్: ఉమెన్ అప్రెంటిస్ ట్రైనీ
14. సెయింట్ - గోబియన్: ట్రైనీ
15. బీడేటా టెక్నాలజీస్: వెబ్ డెవలపర్
16. బీడేటా టెక్నాలజీస్: యూఎస్ ఐటీ బెంచ్ సేల్స్ రిక్రూటర్
17. బీడేటా టెక్నాలజీస్: యూఎస్ ఐటీ రిక్రూటర్
18. డబ్ల్యూఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్: అసోసియేట్స్
మొత్తం పోస్టులు: 457
అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, తదతర కోర్సుల్లో ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఖాళీని అనుసరించి 18 నుంచి 35 ఏళ్ల వయసున్నవారు అర్హులు.
జీతం: పోస్టును అనుసరించి నెలకు రూ.10,000 నుంచి రూ.30,000 వరకు.
ఎంపిక: విద్యార్హతలతో సాధించిన మార్కులు, ఇంటర్వ్యూ ఆధారంగా.
తేదీ: 07-07-2023.
నిర్వహణ వేదిక: ప్రభుత్వ ఐటీఐ కళాశాల, వికాస్ నగర్ స్టీల్ సిటీ, గాజువాక, విశాఖపట్నం జిల్లా.
జాబ్ లొకేషన్లు: విశాఖపట్నం, గాజువాక, కూర్మనపాలెం, అనకాపల్లి, నర్సీపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తుని, దువ్వాడ, అచ్చుతాపురం, మధురవాడ, యూసఫ్‌గూడ, హైదరాబాద్.
దరఖాస్తు ఫీజు: లేదు. **వెబ్‌సైట్:** https://www.apssdc.in/home/

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలుఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్,అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in

పదో తరగతితో కేంద్ర కొలువు!

కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు, కార్యాలయాల్లో మల్టీ టాస్కింగ్ స్టాఫ్, హవల్దార్ పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పదో తరగతి విద్యార్హతతోనే కేంద్ర ప్రభుత్వ కొలువును సొంతం చేసుకునే అరుదైన అవకాశమిది. దీన్ని సద్వినియోగం చేసుకునేదెలాగో తెలుసుకుందాం!

- దరఖాస్తుకు చివరి తేదీ: 21.07.2023
- ఎస్‌బీఐ చలాన్ ద్వారా ఫీజు చెల్లింపునకు చివరి తేదీ: 24.07.2023
- దరఖాస్తు సవరణ తేదీలు: 26.07.2023 - 28.07.2023
- కంప్యూటర్ ఆధారిత పరీక్షలు: సెప్టెంబరు, 2023
- వెబ్‌సైట్: https://ssc.nic.in/

మల్టీటాస్కింగ్ (నాన్ టెక్నికల్) స్టాఫ్ (గ్రూప్-సి నాన్ గెజిటెడ్ నాన్-మినిస్టీరియల్) 1198.. హవల్దార్ (గ్రూప్-సి, నాన్ మినిస్టీరియల్) 360.. మొత్తం 1558 పోస్టులు ఉన్నాయి.

దరఖాస్తుదారులు పదో తరగతి/తత్సమాన పరీక్ష పాసవ్వాలి. వయసు 01.08.2023 నాటికి పోస్టును అనుసరించి 18-25, 18-27 సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు పది నుంచి పదిహేనేళ్లు, ఎక్స్‌సర్వీస్‌మెన్‌లకు మూడేళ్ల సడలింపు ఉంటుంది. దరఖాస్తు రుసుము రూ.100. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికులు, మహిళలు ఫీజు చెల్లించనవసరం లేదు.

జీతభత్యాలు

హవల్దార్ పోస్టుకు లెవెల్-1, ఏడో పే కమిషన్ ప్రకారం మూలవేతనం రూ.18,000 ఉంటుంది. డీఏ, హెచ్ఆర్ఏ, టీఏ అన్నీ కలిపి రూ.31,000 వేతనం వరకూ అందుకోవచ్చు. ఎంటీఎస్ అభ్యర్థులకు వేతనం రూ.35,000 వరకూ ఉంటుంది. అయితే పనిచేసే ప్రాంతాన్ని బట్టి వేతనంలో హెచ్చుతగ్గులు ఉంటాయి. పెన్షన్ స్కీమ్, శాలరీ ఎరియర్స్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, వ్యక్తిగత, కుటుంబానికి మెడికల్ ఇన్సూరెన్స్.. మొదలైన సౌకర్యాలూ ఉంటాయి.

ఎంపిక

ఎంటీఎస్ పోస్టులకు అభ్యర్థులను సెషన్-1, 2 కంప్యూటర్ ఆధారిత పరీక్షలు, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. హవల్దార్ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ఫిజికల్ ఎఫిషియెన్సీ, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షను హిందీ, ఇంగ్లిష్‌తోపాటుగా.. తమిళ్, తెలుగు, ఉర్దూ లాంటి 13 ప్రాంతీయ భాషల్లోనూ నిర్వహిస్తారు.

కంప్యూటర్ ఆధారిత పరీక్ష

దీంట్లో 2 సెషన్లు ఉంటాయి. సెషన్-1లో న్యూమరికల్ అండ్ మేథమెటికల్ ఎబిలిటీకి 20 ప్రశ్నలు (60 మార్కులు). రీజనింగ్ ఎబిలిటీ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్‌కు 20 ప్రశ్నలు (60 మార్కులు). వ్యవధి 45 నిమిషాలు.

సెషన్-2లో జనరల్ అవేర్‌నెస్ 25 ప్రశ్నలు (75 మార్కులు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ 25 ప్రశ్నలు (75 మార్కులు). వ్యవధి 45 నిమిషాలు.

రెండు సెషన్లనూ ఒకేరోజున నిర్వహిస్తారు. అభ్యర్థులు రెండూ రాయాలి. ఏ ఒక్కటి రాయకపోయినా అనర్హులుగా ప్రకటిస్తారు. పరీక్ష వ్యవధి 45 నిమిషాలు పూర్తికాగానే సెషన్-1 ముగిసి సెషన్-2 మొదలవుతుంది. దీన్ని కూడా 45 నిమిషాల్లోనే ముగించాలి.

✦ సెషన్-1లో నెగెటివ్ మార్కులు ఉండవుగానీ సెషన్-2లో నెగెటివ్ మార్కులు ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికీ 1 మార్కు తగ్గిస్తారు. కాబట్టి తెలియని ప్రశ్నలకు సమాధానాలు గుర్తించకుండా పదిలివేయడమే మంచిది.

✦ ఎంటీఎస్ పోస్టుకు సెషన్-1లో సాధించిన మార్కులను ముందుగా మూల్యాంకనం చేస్తారు. దీంట్లో పాసయితేనే సెషన్-2లోని మార్కులను లెక్కిస్తారు. ఈ పరీక్షలో అర్హత సాధించాలంటే అన్‌రిజర్వ్‌డ్ అభ్యర్థులు 30 శాతం, ఓబీఎస్/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 25 శాతం, ఇతర కేటగిరీల అభ్యర్థులు 20 శాతం మార్కులు సంపాదించాలి. సెషన్-2లో సాధించిన మార్కుల ఆధారంగానే ఎంటీఎస్ అభ్యర్థుల షార్ట్‌లిస్టును తయారుచేస్తారు.

హవల్దార్ పోస్టుకు.. అభ్యర్థులు ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ (పీఈటీ)/ ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ)కు హాజరుకావాలి.

పీఈటీ: దీంట్లో భాగంగా 1600 మీటర్ల దూరాన్ని పురుష అభ్యర్థులు 15 నిమిషాల్లో, మహిళా అభ్యర్థులు 1 కి.మీ. దూరాన్ని 20 నిమిషాల్లో నడవాలి.

పీఎస్‌టీ: పురుష అభ్యర్థులు 157.5 (ఎస్టీ అభ్యర్థులు 152.5 సెం.మీ.) సెం.మీ.ఎత్తు, ఛాతీ 81 సెం.మీ ఉండాలి. గాలి పీల్చినప్పుడు ఛాతీ 5 సెం.మీ. వ్యాకోచించాలి. మహిళా అభ్యర్థులు 152 సెం.మీ. ఎత్తు (ఎస్టీ మహిళా అభ్యర్థులు 149.5 సెం.మీ.), బరువు 48 కేజీలు (ఎస్టీ మహిళా అభ్యర్థులు 46 కేజీలు) ఉండాలి. దేశంలోని ఏ సెంటర్‌లో పీఈటీ/ పీఎస్‌టీలను నిర్వహించినా అభ్యర్థులు అక్కడ హాజరుకావాలి. ఈ టెస్టుల్లో అభ్యర్థులు తప్పనిసరిగా అర్హత సాధించాలి.

హవల్దార్ పోస్టుకు కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామినేషన్ సెషన్-2లో సాధించిన మార్కులు, పీఈటీ/ పీఎస్‌టీ ఆధారంగా 1:5 నిష్పత్తిలో అభ్యర్థుల షార్ట్‌లిస్టును తయారుచేస్తారు. పీఈటీ/పీఎస్‌టీలో అర్హత సాధించనివాళ్లను హవల్దార్ పోస్టుకు ఎంపిక చేయరు.

న్యూమరికల్ మేథమెటికల్ ఎబిలిటీ

ఇంటిజర్స్ అండ్ హోల్ నంబర్స్, ఎల్‌సీఎం-హెచ్‌సీఎఫ్, డెసిమల్స్-ఫ్రాక్షన్స్, రిలేషన్‌షిప్ బిట్వీన్ నంబర్స్, ఫండమెంటల్ అరిథ్‌మెటిక్ ఆపరేషన్స్, బాడ్‌మాస్, పర్సంటేజ్, రేషియో- ప్రపోర్షన్స్, యావరేజెస్, సింపుల్ ఇంట్రెస్ట్, ప్రాఫిట్ -లాస్, డిస్కౌంట్, బేసిక్ జామెట్రీ ఫిగర్స్, డిస్టెన్స్-టైమ్, లైన్స్-యాంగిల్స్, ఇంటర్‌ప్రెటేషన్ ఆఫ్ సింపుల్ గ్రాఫ్స్ ఆన్ డేటా, స్క్వేర్ అండ్ స్క్వేర్ రూట్స్ మొదలైన అంశాలుంటాయి.

రీజనింగ్ ఎబిలిటీ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్

దీంట్లోని ప్రశ్నలు అభ్యర్థుల అవగాహన సామర్థ్యాన్నీ, తార్కికంగా ఆలోచించే నైపుణ్యాన్నీ పరీక్షించేలా ఉంటాయి. ఆల్ఫా-న్యూమరిక్ సిరీస్, కోడింగ్-డీకోడింగ్, ఫాలోయింగ్ డైరెక్షన్స్, సిమిలారిటీస్-డిఫరెన్సెస్, జంబ్లింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ అండ్ ఎనాలసిస్, కంక్లూజన్స్, డెసిషన్ మేకింగ్, వెన్ డయాగ్రమ్స్, ఏజ్, కాలిక్యులేషన్స్, క్యాలెండర్-క్లాక్ మొదలైనవి.

జనరల్ అవేర్‌నెస్

హిస్టరీ, జాగ్రఫీ, ఆర్ట్-కల్చర్, సివిక్స్, ఎకనామిక్స్, జనరల్ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నపత్రం పదోతరగతి స్థాయిలో ఉంటుంది.

ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్

దీంట్లోని ప్రశ్నలు అభ్యర్థి ఇంగ్లిష్ భాషా ప్రాథమిక పరిజ్ఞానాన్ని పరీక్షించేలా ఉంటాయి. ఒకాబ్యులరీ, గ్రామర్, సెంటెన్స్ స్ట్రక్చర్, సినానిమ్స్, యాంటనిమ్స్‌ను సరిగా ఉపయోగించడం, పేరాగ్రాఫ్ ఇచ్చి ప్రశ్నలకు సమాధానాలు రాయమనడం.. మొదలైనవి ఉంటాయి.

పరీక్షలో ఏయే అంశాలు?

- పరీక్షకు హాజరయ్యేలోగా అందుబాటులో ఉన్న సమయాన్ని ఎంత చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారు అనే దాని మీదే విజయం ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఏయే అంశాలకు ఎంత సమయాన్ని కేటాయించాలనేది టైమ్‌టేబుల్ వేసుకోవాలి. దాన్ని కచ్చితంగా అమలుచేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ టైమ్‌టేబుల్‌ను వాయిదా వేయకుండా ఏరోజు అంశాలను ఆరోజే పూర్తిచేయాలి.

టైమ్ టేబుల్ ప్రకారం..

- ఒక్కో సబ్జెక్టుకు నిర్దిష్ట సమయాన్ని కేటాయించుకోవాలి. సులువుగా అనిపించే చాప్టర్ల మీద తక్కువ సమయాన్నీ, క్లిష్టంగా ఉండే వాటి మీద ఎక్కువ సమయాన్నీ వినియోగించాలి.
- ప్రశ్నపత్రంలో అన్నీ తెలిసినవే ఉన్నప్పటికీ వాటిని సకాలంలో పూర్తిచేయలేకపోవచ్చు. ఇలాంటప్పుడు పాత ప్రశ్నపత్రాల సాధన ఉపయోగపడుతుంది. దీంతో నిర్దిష్ట సమయంలోనే ప్రశ్నపత్రాన్ని పూర్తిచేయగలుగుతారు.
- హవల్దార్ పోస్టుకు పోటీపడే అభ్యర్థులు ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి. కాబట్టి వేగంగా నడవడాన్ని ప్రతిరోజూ సాధన చేయాలి.

సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్‌లో పీజీ...

ఫైనాన్స్ అండ్ ఇంటర్నేషనల్ బిజినెస్‌లో బీబీఏ చేసి సప్లై చెయిన్ అనలిస్ట్‌గా పనిచేస్తున్నాను. సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్‌లో పీజీ చేయాలనుంది. విదేశాల్లోని ఉత్తమ యూనివర్సిటీల వివరాలు చెప్పండి. - సౌమ్య

■ సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్‌లో పీజీ చేయడానికి ఇతర దేశాల్లో వివిధ అత్యుత్తమ యూనివర్సిటీలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి- ఎంఐటీ యూనివర్సిటీ (యూఎస్ఏ), మిషిగాన్ యూనివర్సిటీ- రాస్ (యూఎస్ఏ), డబ్ల్యూయూ వియన్నా యూనివర్సిటీ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ బిజినెస్ (ఆస్ట్రియా), ఎరాస్‌మస్ యూనివర్సిటీ (నెదర్లాండ్స్), సదరన్ కాలిఫోర్నియా యూనివర్సిటీ- మార్షల్ (యూఎస్ఏ), ట్రినిటీ కాలేజ్- డబ్లిన్ (ఐర్లండ్), మాంచెస్టర్- అలియన్స్ (యూకే), పోలిటెస్నికో డి మిలానో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్- మిలాన్ (ఇటలీ), పర్డ్యూ యూనివర్సిటీ- క్రానర్ట్ (యూఎస్ఏ), వాషింగ్టన్ యూనివర్సిటీ- సియాటిల్ (యూఎస్ఏ). ఇవే కాకుండా మరికొన్ని విశ్వవిద్యాలయాలు కూడా సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తున్నాయి. వాటి వివరాల కోసం క్యూఎస్ ర్యాంకింగ్స్ వెబ్‌సైట్ చూడండి. మరిన్ని అడ్మిషన్ వివరాలకోసం ఆయా యూనివర్సిటీల వెబ్‌సైట్‌లను కూడా సందర్శించండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పక్కా ప్రణాళిక, పరీక్షల సాధన

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో రెండో ర్యాంకు సాధించి.. తెలుగు విద్యార్థుల సత్తా చాటాడు- చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలం వేణుగోపాలపురానికి చెందిన రమేశ్ సూర్య తేజ. ఐఐటీ సీటు సాధించాలని ఏవిధంగా నిర్దేశించుకున్నాడో, లక్ష్య సాధనకు తన ప్రణాళిక, కృషి ఏమిటో వివరించాడు!

ఈ విశేషాలు అతడి మాటల్లోనే...

జేఈఈ అడ్వాన్స్‌డ్ రెండో ర్యాంకర్ రమేశ్ సూర్యతేజ

జే ఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో టాప్ 20లోపు నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నా. రెండో ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉంది. ఇందుకోసం గత అయిదేళ్లుగా రోజువారీ శ్రమ చేస్తూ వచ్చాను. నా ర్యాంకు వెనుక అధ్యాపకుల శిక్షణ, పందలకొద్దీ మోడల్ పరీక్షలు రాసిన అనుభవం ఉంది.

గణితంలో పట్టు సాధిస్తూ..

అమ్మానాన్నా రమేశ్, కృష్ణవేణి ఇద్దరూ గణిత ఉపాధ్యాయులే. వారి శిక్షణ మూలంగా నాలుగు, అయిదు తరగతుల్లోనే బేసిక్స్‌లో పట్టు వచ్చింది. సైనిక్ స్కూలు ప్రవేశపరీక్షల్లో రెండోర్యాంకు సాధించి, ఆరు, ఏడో తరగతులను చిత్తూరు జిల్లా కలికిరి సైనిక్ స్కూలులో చదివాను. ప్రతిష్ఠాత్మక ఐఐటీలో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు, సోదరుడు పూర్ణ తేజ చేస్తున్న కృషి చూసి, నేను కూడా టాప్ ఐఐటీలో చదవాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. నా అన్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో 801ర్యాంకు సాధించి.. వారణాశి ఐఐటీలో చేరడం స్ఫూర్తినిచ్చింది.

ఎనిమిదో తరగతి నుంచి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో చేరాను. అప్పటినుంచే ఐఐటీ ప్రవేశపరీక్ష కోసం సంబంధించిన పుస్తకాలను చదువుతూ వచ్చాను. ఈక్రమంలో ఇంటర్‌లో కూడా త్వరగా సిలబస్ పూర్తి చేసుకొని, ఐఐటీ ప్రవేశపరీక్షకు రోజుకు 12- 13 గంటల పాటు చదువుతూ, పలురకాల మోడల్ ప్రశ్నపత్రాలను రాశా. కరోనా సమయంలో ఆన్‌లైన్ తరగతుల ద్వారా పోటీపరీక్షకు సిద్ధం అయ్యాను. అయితే ఆన్‌లైన్ తరగతుల కన్నా..ప్రత్యక్ష తరగతులంటేనే నాకు ఇష్టం. సెల్‌ఫోన్ వినియోగం చాలా తక్కువ. అయినా అంతర్జాలంలో పోటీపరీక్షకు సంబంధించిన విషయాలను చదవడం, మోడల్ పేపర్లను రాసుకొని వాటికి జవాబులు రాసి, సొంతంగా దిద్దుకొని వచ్చే మార్కులను గమనించేవాడిని. ఎన్ని ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే టాప్ ర్యాంకు వస్తుందో ముందే అంచనాకు వచ్చాను. జేఈఈ మెయిన్స్‌లో 300మార్కులకు సెషన్-1లో 280, సెషన్-2లో 290 మార్కులు వచ్చాయి. సెషన్-2లో వంద పర్సంటైల్ మార్కులతో ఆలిండియా 28వ ర్యాంకు సాధించగలిగాను.

జేఈఈ అడ్వాన్స్‌డ్ పోటీపరీక్షకు రెండునెలల ముందునుంచి వారానికి మూడు గ్రాండ్‌టెస్టులు రాశాను. ప్రతి పరీక్షలో 300 మార్కులకుపైగా రావడంతో 30లోపు ర్యాంకు వస్తుందని ఊహించాను. మరింతగా కష్టపడితే 20లోపుగా ర్యాంకు తెచ్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఈవిధంగా ప్రణాళికతో కష్టపడి, ఇష్టపడి చదవడం వల్ల 360 మార్కులకు 336 మార్కులు సాధించగలిగాను.

అడ్వాన్స్‌డ్ ప్రశ్నలకు తగ్గట్టుగా..

జేఈఈ మెయిన్స్‌కు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను ఎక్కువగా చదవాలి. పరీక్షలో ప్రశ్నలన్నీ అందులో నుంచే వస్తాయి కాబట్టి, పుస్తకంలో ఏ ఒక్క పాయింట్ కూడా తప్పిపోకుండా పూర్తిగా చదవాలి. కానీ జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో వచ్చే ప్రశ్నలు మరీ లోతుగా ఉంటాయి. అందుకు తగ్గ విధంగా సాధన చేయడం, కాన్సెప్టులపై పూర్తి అవగాహనతో ఉండటం, క్రమం తప్పకుండా ప్రతిరోజూ 12-14 గంటలపాటు హార్డ్‌వర్క్ చేయటం చాలా అవసరం.

మోడల్ పరీక్షలు ..

పరీక్షలో వచ్చే ప్రశ్నలకు ఎంత వ్యవధిలో జవాబు రాయాలో తెలియాలంటే, మోడల్ ప్రశ్నపత్రాలు వీలైనంత ఎక్కువగా సాధన చేయాలి. పాత ప్రశ్నపత్రాలు రాస్తూ.. ఏ ప్రశ్నకు తప్పు జవాబు రాశానో గుర్తించి, మలివిడతలో పునరావృతం కాకుండా చూసుకునేవాడిని. తప్పులకు కారణాలు విశ్లేషించుకుని, ఎర్రర్ బుక్‌లో రాసేవాడిని.

◆ గణితంలో వివిధ రకాలైన ప్రశ్నలను బాగా సాధన చేశాను. నిర్దిష్ట సమయం పెట్టుకొని వేగంగా మోడల్ ప్రశ్నపత్రాలు రాయడం వల్ల సమయం ఆదా అవడం గమనించాను.

◆ భౌతికశాస్త్ర పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించాలంటే తరగతుల్లో శ్రద్ధగా వినాలి. అవగాహన పెంచుకుంటే మరచిపోయే అవకాశం ఉండదు. ఇందుకోసం ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను ఎక్కువగా చదివాను. మొదట్లో థియరీ ఆధారిత ప్రశ్నలు నేర్చుకోవడంపై శ్రద్ధ పెడితే తర్వాత కాలిక్యులేషన్ సంబంధిత ప్రశ్నలు నేర్చుకోవడం సులువవుతుంది.

◆ రసాయనశాస్త్రం మెమరీ ఆధారితం కావడంతో చాలాసార్లు రివిజన్ చేశాను. పరీక్ష ముందు వరకు ప్రణాళికతో చదవడం వల్ల 45 నిమిషాల్లోనే పరీక్ష రాసేసి, మిగతా సమయాన్ని ఇతర విభాగాలకు కేటాయించా. ఇలా చేయడం వల్ల ఎంతో సమయం ఆదా అయింది.

◆ మంచి ర్యాంకు సాధించి బాంబే ఐఐటీలో చేరాలన్న నా తొలి లక్ష్యం పూర్తయింది. అక్కడ కూడా ఇదేవిధంగా ప్రణాళిక, క్రమశిక్షణలతో చదివి, ప్రపంచంలోని పెద్ద సాంకేతిక కంపెనీకి సీఈవో కావాలన్నది నా తదుపరి లక్ష్యం.

- శివచంద్రారెడ్డి, న్యూస్‌టుడే, గంగాధర నెల్లూరు (చిత్తూరు జిల్లా)

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

వెబ్ డెవలప్‌మెంట్

సంస్థ: ఆబ్జెక్ట్‌వన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000-10,000
దరఖాస్తు గడువు: జులై 13
అర్హతలు: నెట్, హెచ్‌టీఎంఎల్, జావా స్క్రిప్ట్, స్ప్రింగ్ ఎంవీసీ, వర్డ్‌ప్రెస్ నైపుణ్యాలు
internshala.com/i/f6f40b

పేటెంట్ అనలిస్ట్

సంస్థ: మెటాయేజ్ ఐపీ స్ట్రాటజీ కన్సల్టింగ్ ఎల్ఎల్పీ
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జులై 12
అర్హతలు: పేటెంట్ అనలిస్ట్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/76b275

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: ఎర్రర్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.7,000-12,000
దరఖాస్తు గడువు: జులై 12
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, సోషల్ మీడియా మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
internshala.com/i/0e04d4

మేనేజ్‌మెంట్

సంస్థ: అల్‌పైన్‌కోడ్
స్టైపెండ్